# పత్తి కొనుగోళ్లకు ఏర్పాట్లు

- ఈ నెల చివరి వారం నుంచి కొనుగోళ్లు!
- క్వింటాకు మద్దతు ధర రూ.7,020
- జిల్లాలో 39.44 లక్షల క్వింటాళ్ల పత్తి ఉత్పత్తి అంచనా

నల్లగొండ, అక్టోబర్ 5 : పత్తి కొనుగోలుకు మార్కెటింగ్ శాఖ ఏర్పాట్లు చేస్తున్నది. నల్లగొండ జిల్లాలో జిన్నింగ్ మిల్లులున్న 7 చోట్ల కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ద్వారా ఈ నెల చివరి వారం నుంచి కొనుగోళ్లు జరుపనున్నది. మద్దతు ధర క్వింటాకు రూ.7,020 కాగా, విక్రయాల సమయంలో రైతులకు బయోమెట్రిక్ తప్పనిసరి చేశారు. ఈ నేపథ్యంలో రైతులు తమ ఆధార్ కార్డును అప్‌డేట్ చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. జిల్లావ్యాప్తంగా ఈ ఏడాది 5,66,850 ఎకరాల్లో పత్తి పంట సాగు చేయగా.. 39,44,251 ఉత్పత్తి వస్తుందన్నది అంచనా.

జిల్లా వ్యాప్తంగా ఈ వానకాలం సీజన్‌లో పండించిన పత్తిని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వ రంగ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిద్ధమైంది. దాంతో జిల్లాలో పత్తి కొనుగోళ్ల మార్కెటింగ్ యంత్రాంగం ఏర్పాట్లు చేస్తుంది. ఇప్పటికే తొలి దఫాలో పంట వేసిన రైతులకు మైల పత్తి వస్తున్న నేపథ్యంలో ఈ నెల చివరి వారంలో సీసీఐ కేంద్రాలు ఏర్పాటు అయ్యేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. బహిరంగ మార్కెట్‌లో ధరను బట్టి సీసీఐ కేంద్రాలకు పత్తి ఏ మేరకు వస్తుందో అనేది తెలుస్తుంది. అయితే ప్రస్తుతం తొలి దశలో వచ్చే పంట పెద్దగా క్వాలిటీ లేకపోవడంతో రైతులు అక్కడక్కడా క్వింటాకి రూ.6,300 నుంచి రూ.6,800 వరకు విక్రయిస్తున్నారు. రెండో దశలో ఏరే పత్తి క్వాలిటీ వస్తే బహిరంగ మార్కెట్‌లో ధరను బట్టి సీసీఐ కేంద్రాల ఉనికి తెలుస్తున్నది. అయితే తక్కువ ధరకు దళారులకు అమ్మి మోస పోవద్దని అధికారులు రైతులకు సూచిస్తున్నారు.

### గతేడాది పది వేల దాక అమ్మిన రైతులు..

జిల్లాలో పండించిన పత్తికి గతేడాది మంచి ధరనే పలికింది. సీసీఐ క్వింటాకు రూ.6,380 ఇవ్వగా బహిరంగ మార్కెట్‌లో క్వాలిటీని బట్టి ధర అంచనాలకు మించి పలికింది. ఆరంభంలో ఆరేడు వేలే పలికిన క్వింటా ధర రెండు, మూడో దశలో ఏరిన పత్తికి కొన్ని ప్రాంతాల్లో రూ. 10 వేల దాక పలికింది. దాంతో ఈ సారి కూడ అంత స్థాయిలో ఉండే అవకాశం ఉన్నట్లు రైతులు అంచనా వేస్తున్నారు. అంతలా పెరిగిన ధర చివరి దశలో మళ్లీ ఆరేడు వేలకు రావడంతో కొందరు రైతులు ఆ దశ పత్తిని ఇంట్లోనే నిల్వ చేసుకోని ఇప్పటికి అమ్మలేదు. ఈ సారి బహిరంగ మార్కెట్‌లో మంచి ధర వస్తే అమ్మడం లేదంటే మద్దతు ధర ఇచ్చే సీసీఐ కేంద్రాలకు తరలించటం జరిగే అవకాశం ఉంది.

### జిల్లాలో ఏడు కేంద్రాలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం



జిల్లాలో ఈ సీజన్‌లో పండించిన పత్తిని కొనుగోలు చేసేందుకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పత్తిని కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఇందుకు ప్రస్తుతం జిన్నింగ్ మిల్లులు ఉన్న ప్రాంతాల్లో ఈ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాం. ఈ నెల చివరి వారంలో సీసీఐ కేంద్రాలు ఏర్పాటు అయ్యే అవకాశం ఉంది. అయితే ప్రతి రైతుకు బయోమెట్రిక్ ఉన్నందున తన ఆదార్ కార్డును అప్‌డేట్ చేసుకోవాలి.

– శ్రీకాంత్, జిల్లా మార్కెటింగ్ అధికారి,నల్లగొండ

### బయోమెట్రిక్ తప్పని సరి..

పత్తి విక్రయించాలి అనుకునే రైతులు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డును అప్‌డేట్ చేసుకోవాలని మార్కెటింగ్ అధికారులు సూచిస్తున్నారు. ప్రతి కేంద్రంలో బయోమెట్రిక్ తప్పని సరి చేశారు. మొదట బయోమెట్రిక్ అయిన తర్వాతనే పత్తి కొనుగోలు చేసి ఆ తర్వాత పాస్ బుక్‌లు, బ్యాంక్ ఖాతాలు తీసుకోనున్నారు.ఈ సీజన్‌లో జిల్లాలో ఈ ఏడాది 5.66 లక్షల ఎకరాల్లో పత్తి సాగు కాగా 39.44 లక్షల క్వింటాళ్ల పత్తి ఉత్పత్తి కానున్నట్లు వ్యవసాయ శాఖ అంచనా. ఇందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న జిన్నింగ్ మిల్లుల్లో మార్కెటింగ్ శాఖ యంత్రాంగం మానిటరింగ్‌తో సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోలు చేయనుంది. ప్రస్తుతం నల్లగొండతో పాటు మల్లేపల్లి, మాల్, చండూర్, నకిరేకల్, చిట్యాల, శాలిగౌరారం జిన్నింగ్ మిల్లులు ఉండటంతో ఆక్కడ సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.



కనగల్‌లో బతుకమ్మ చీరెల పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

## ఆడబిడ్డలకు దసరా కానుక బతుకమ్మ చీరె

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి
- నల్లగొండ, కనగల్ మండలాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నల్లగొండ సిటీ, అక్టోబరు 5 : ఆడబిడ్డలకు రాష్ట్ర ప్రభుత్వం దసరా, బతుకమ్మ పండుగకు అందిస్తున్న కానుక బతుకమ్మ చీరె అని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. కనగల్ మండలం బుడమర్లపల్లి, ఎం.గౌరారం గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనాలను గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలో రూ.15 లక్షలతో నిర్మించిన అదనపు గదిని గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం మండలకేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో బతుకమ్మ చీరెలు, వివిధ గ్రామాలకు లబ్ధిదారులకు గృహలక్ష్మి ప్రొసీడింగ్స్ పత్రాలు, స్పోర్ట్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనాలు నిర్మించిందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఎన్ని కుతంత్రాలు చేసినా నల్లగొండలో గులాబీ జెండా ఎగురడం ఖాయమన్నారు. అలాగే మండలకేంద్రంలో గ్రంథాలయం నిర్మాణానికి మంత్రి కేటీఆర్ ప్రకటించిన నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేస్తామని ప్రకటించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ కరీం పాషా, జడ్పీటీసీ చిట్ల వెంకటేశం, ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి, తాసీల్దార్ జ్యోతి, వైస్ ఎంపీపీ రామగిరి శ్రీధర్ రావు , బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు యాదయ్య గౌడ్ ప్రధాన కార్యదర్శి శేఖర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి, దొంతి శ్రీనివాస్, ఎంపీఎం నరహరి,సర్పంచులు కారింగు పార్వతమ్మాజానయ్యగౌడ్, నాగులవంచ సులక్షణ శేఖర్ రావు,రావు, పీఆర్‌డీఈ నాగయ్య, ఏఈ శ్రీనివాస్, యాదగిరి పాల్గొన్నారు.

### వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

నీలగిరి : నల్లగొండ పట్టణంలోని అన్ని వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తున్నట్లు ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 35వ వార్డులో పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డితో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో రూ.1,350 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు.

గతంలో చేసిన పనులతో పాటు ప్రస్తుతం వార్డుల అభివృద్ధికి రూ. 57 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గుర్రం ధనలక్ష్మీవెంకన్న, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్‌రెడ్డి, చెరుపల్లి జయప్రకాశ్, కళ్యాణ చక్రవర్తి, యాదయ్య, గంజి రాజేందర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

### ఉర్సుకు అన్ని ఏర్పాట్లు చేయాలి : ఎమ్మెల్యే కంచర్ల

రామగిరి, అక్టోబర్ 5 : నల్లగొండ హజరత్ లతీఫ్ షావలీ దర్గా ఉర్సు నవంబర్ 2 నుంచి ప్రారంభకానున్నందున అన్ని ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. గురువారం దర్గా మెట్ల వద్ద నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉర్సును వైభవం నిర్వహించేందుకు ఉత్సవ కమిటీకి అధికారులు సహకరించాలన్నారు. గుట్టపైకి ఘూట్ రోడ్డు నిర్మాణం, మౌలిక వసతుల కల్పన కోసం గతంలో రూ.44 కోట్లకు ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కౌన్సిలర్ శ్రీనివాస్‌గౌడ్, ఏఐఎంఐఎం అధ్యక్షుడు మహ్మద్ రజియొద్దీన్, ఎంఐఎం జిల్లా మాజీ అధ్యక్షుడు అహ్మద్ కలీం, సీపీఎం నేత సయ్యద్ హాశం, గౌస్‌మో యినోద్దీన్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు జామాల్ ఖాద్రి, ముతవల్లి సయ్యద్ సల్మాన్ ఖాద్రి పాల్గొన్నారు.

### ఐఎంఏ జిల్లా అధ్యక్షురాలిగా అనితారాణి





అనితారాణి, రమేశ్, ప్రవీణ్

నీలగిరి, అక్టోబర్ 5 : ఐఎంఏ(ఇండియన్ మెడికల్ అసోసియేషన్) జిల్లా కొత్త కమిటీని గురువారం జరిగిన ఆ సంఘం సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా డాక్టర్ అనితారాణి, జనరల్ సెక్రటరీగా డాక్టర్ రమేశ్, కోశాధికారిగా డాక్టర్ ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా డాక్టర్ రాజేశ్వరీప్రవీణ్, డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ విశ్వజ్యోతి, సహాయకార్యదర్శులుగా డాక్టర్ అనూషాభరద్వాజ్, డాక్టర్ ఏ.కీర్తిరెడ్డి, డాక్టర్ పి. వినోద్ ఎన్నికయ్యారు. ఈసందర్భంగాఅధ్యక్షురాలు డా.అనితారాణి మాట్లాడుతూ ఐఎంఏ ఆధ్వర్యంలో విస్తృతంగా ఆరోగ్య సేవా కార్యక్రమాలను చేపడుతామని తెలిపారు. ఎన్నికల అధికారిగా ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.ఏసీహెచ్ పుల్లారావు వ్యవహరించారు. కొత్త కార్యవర్గానికి జాతీయ కమిటీ సభ్యులు డాక్టర్ ఎన్ గోపాల్‌రెడ్డి, డాక్టర్ అనంతరెడ్డి, డాక్టర్ సుధాకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డాక్టర్ కె.సుచరిత, డాక్టర్ పీవీఎన్ మూర్తి, డా.సురేశ్‌కుమార్ అభినందనలు తెలిపారు.

## బతుకమ్మ చీరెల పంపిణీ



శాలిగౌరారం : అడ్లూర్‌లో చీరెలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ నర్సయ్య, వెంకట్‌రెడ్డి

శాలిగౌరారం, అక్టోబర్ 5: మండలంలోని అడ్లూర్ గ్రామంలో ప్రభుత్వం అందించిన బతుకమ్మ చీరెలను సర్పంచ్ బోడ నర్సయ్య, బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు కట్టా వెంకట్ రెడ్డి గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో దొనకొండ ఆంజయ్య, పోలె వినోద్, మాద వెంకన్న, కొప్పు సైదులు, జడ పరమేశ్, సైదులు ఉన్నారు.

### దామరచర్లలో..

దామరచర్ల : మండలంలోని వాడపల్లి, కొండ్రపోల్, దామరచర్ల, వాచ్యాతండాల్లో గురువారం బతుకమ్మ చీరెలను ఎంపీపీ ధీరావత్ నందిని, జడ్పీటీసీ ఆంగోతు లలిత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని మతాల పండుగలకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బైరం సంపత్, వైస్ చైర్మన్ కె. వీరకోటిరెడ్డి, సర్పంచ్ బంటు కిరణ్, ఎంపీటీసీలు సోము సైదిరెడ్డి, బాలలక్ష్మి, ఎంపీడీఓ కృష్ణమూర్తి సిబ్బంది పాల్గొన్నారు. వాడపల్లిలో సర్పంచ్ కె. మాధవి, ఎంపీటీసీ అనంతలక్ష్మి సిద్దయ్య, వాచ్యాతండాలో సర్పంచ్ లావూరి శ్రీనూనాయక్, లావూరి మేఘ్యానాయక్, లక్కీసింగ్ చీరెలు పంపిణీ చేశారు.

### నిడమనూరు మండలంలో..

నిడమనూరు : మండలంలోని నిడమనూరు, వెనిగండ్ల గ్రామ పంచాయతీల్లో గురువారం ఆడబిడ్డలకు బతుకమ్మ చీరెలను ఎంపీపీ బొల్లం జయమ్మ, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోలె డేవిడ్ పంపిణీ చేశారు. పూల పండుగకు ఆడబిడ్డలకు సారె పెట్టి గౌరవిస్తున్న సీఎం కేసీఆర్‌ను మహిళలు ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సలహాదారు బొల్లం రవియాదవ్, నిడమనూరు సర్పంచ్ మేరెడ్డి పుష్పలత, వెనిగండ్ల ఎంపీటీసీ చింతమల్ల ప్రమీలావెంకన్న, ఉప సర్పంచులు శేషరాజు లక్ష్మీనరేశ్‌దాసు, సంద్రు రవియాదవ్, పాల్గొన్నారు.



నిడమనూరు : వెనిగండ్లలో చీరెలు పంపిణీ చేస్తున్న డేవిడ్



దామరచర్లలో చీరెలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ నందిని, జడ్పీటీసీ లలిత

### ఉచిత వైద్య శిబిరం

నీలగిరి, అక్టోబర్ 5. నల్లగొండ పట్టణంలోని 21వ వార్డులో యశోధ దవాఖాన ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిబిరంలో సుమారు 451 మందికి పైగా పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కౌన్సిలర్ పర్వత్ ఫర్హనా ఇబ్రహీం, మహ్మద్ కవీఖాజా, సమియొద్దిన్, షకీల్, సుఖియాన్, అపు, సాధిత్, అజ్వత్ పాల్గొన్నారు.



శిబిరంలో పరీక్షలు చేస్తున్న వైద్యులు